క్లుప్తంగా

ఆలయాలకు భూదానం



చిల్పూరు : పల్లగుట్టలోని శివాలయం, రామాలయం పక్కన ఉన్న స్థలాన్ని దేవాలయ సముదాయానికి వినియోగించాలని అదే గ్రామానికి చెందిన పొట్లపల్లి శ్యామ్ కుమార్‌రావు గ్రామ పంచాయతీ అధికారికి భూదాన పత్రాన్ని ఆదివారం అందజేశారు. పొట్లపల్లి సతీష్‌కుమార్ జ్ఞాపకార్థం అతడి భార్య సురేఖ 211 గజాలు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు భార్య అర్చనకు చెందిన 211 గజాల స్థలాన్ని దేవాలయ సముదాయానికి విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు.

‘కోట శ్రీనివాసరావు మృతి కళారంగానికి తీరనిలోటు’

స్టేషన్‌ఘన్‌పూర్ : ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు మృతి కళారంగానికి తీరని లోటని స్పందన ఆర్ట్స్ అసోసియేషన్ బాధ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మొగ్దుంపురం కిషోర్‌కుమార్ అన్నారు. కోట శ్రీనివాసరావు మృతి పట్ల స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని శివునిపల్లిలో స్పందన ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కిషోర్‌కుమార్ మాట్లాడుతూ విలక్షణ నటనతో ఎన్నో పాత్రలకు ప్రాణం పోసిన కోట తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. పోశాల కృష్ణమూర్తి, వాంకుడోత్ దశరథ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

అంజయ్య మృతి..

దేవరుప్పుల : మూడు దశాబ్దాల కిందటనే భూమి, భుక్తి కోసం పోరాటం చేసిన కామ్రేడ్ చిన్న అంజయ్య మరణం తీరని లోటు అని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు. మండలంలోని నీర్మాలకు చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు వడ్లకొండ చిన్న అంజయ్య ఇటీవల మృతి చెందగా ఆదివారం సంతాప సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి ఇంటి వెంకట్‌రెడ్డి అధ్యక్షత వహించగా అంజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం సీనియర్ నాయకుడు పల్ల బాలకృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చుంచు విజేందర్, జోగు ప్రకాశ్, పోతుకునూరి ఉపేందర్, బూడిది గోపి, గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటమల్లం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ, సీపీఐ జిల్లా నాయకుడు సోమయ్య, మండల నాయకులు పయ్యావుల భిక్షపతి, ఐలాపూర్ నరసమ్మ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నివాళి



చిల్పూరు : ఎమ్మెల్యే కడియం శ్రీహరి పీఏ చెంగల రవీందర్ గౌడ్ తండ్రి మొగిలయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా ఆదివారం కాంగ్రెస్ నాయకులు రంగు రమేష్ గౌడ్, పోలేపల్లి రంజిత్‌రెడ్డి తదితరులు నెక్కొండ మండలంలోని సూరిపల్లి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దేవరుప్పుల : జనగామ–సూర్యాపేట రహదారిలో గొల్లపల్లి వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్‌ను బైక్ ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం రాత్రి గొల్లపల్లి బస్‌స్టేజీ సమీపంలో ట్రాక్టర్ ఆగి ఉండగా మొండ్రాయి నుంచి గొల్లపల్లికి బైక్‌పై వస్తున్న బట్ట రమేశ్ ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌ను ఢీకొన్నాడు. దీంతో తీవ్ర గాయాలు కాగా పోలీసులు చికిత్స నిమిత్తం జనగామ ఆస్పత్రికి తరలించారు.

బియ్యం అందజేత



బచ్చన్నపేట : మండలంలోని పోచన్నపేటకు చెందిన తుప్పతి లక్ష్మి మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు శ్రీ మల్లికార్జున యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. యూత్ సభ్యులు కురుమ కులస్తులకు సహాయం అందించాలని నిర్ణయించుకున్నామని ఇక ముందు కూడా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

రేపు కంటి వైద్యశిబిరం

కొడకండ్ల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఉచిత కంటి పరీక్షల వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి హరికృష్ణ తెలిపారు. సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆస్పత్రికి చెందిన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అర్హులైన వారిని హైదరాబాద్‌లో ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. శిబిరానికి వచ్చేవారు ఆధార్, రేషన్, ఆరోగ్యశ్రీ కార్డులను తీసుకొని రావాలని ఆయన కోరారు.

అడుగుకో మడుగు

నరకప్రాయంగా మాదారం- ఖిలాషాపూర్ రోడ్డు

- బీటీ రోడ్డు వేయాలంటున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



గుంతల్లో నీరు నిలిచి అధ్వానంగా ఉన్న మాదారం-ఖిలాషాపూర్ రోడ్డు

రఘునాథపల్లి : అడుగుకో మడుగుతో.. గుంతలమయమైన రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని మాదారం–ఖిలాషాపూర్ రోడ్డు అధ్వానంగా మారి ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. కొద్దిపాటి చినుకులకే గుంతల మట్టి రోడ్డుపై ద్విచక్ర వాహనాలు, సైకిళ్లు కూడా వెళ్లలేని స్థితికి చేరుకుంటున్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రతి ఎన్నికల సమయంలో బీటీ రోడ్డు మంజూరు చేస్తామని హామీలు ఇస్తున్న అవి నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. గుంతల కారణంగా రాత్రి సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. మాధారం నుంచి నిత్యం విద్యార్థులు ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్నారు. వర్షం పడితే రోడ్డు మరింత అధ్వానంగా మారుతుండడంతో అడుగు తీసి అడుగు వేయకుండా నరకం అనుభవిస్తున్నారు. ఈ రోడ్డుపై బీటీ వేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరికి విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బీటీ రోడ్డు వేస్తే ఈ మార్గం గుండా జిల్లా కేంద్రానికి ప్రయాణించే ఖిలాషాపూర్, మండెలగూడెం, మేకలగట్టు, రామరాయనిబంగ్లా గ్రామాలకు సులభంగా రాకపోకలు సాగించేందుకు సౌకర్యం ఉంటుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఎమ్మెల్యేతో పాటు ఉన్నతాధికారులు స్పందించి మాధారం నుంచి ఖిలాషాపూర్ వరకు బీటీ రోడ్డు వేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ఇదే విషయమై పీఆర్ ఏఈ భరత్‌ను వివరణ కోరగా మాధారం –ఖిలాషాపూర్ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరైందని, టెండర్ ప్రక్రియ పూర్తికాగానే పనులు చేపడుతామని పేర్కొన్నారు.

పట్టించుకునే వారు లేరు



ఖిలాషాపూర్ నుంచి మాధారం వెళ్లేందుకు బీటీ రోడ్డు లేక నిత్యం గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కంకర రోడ్డుపై బురద గుంతలు ఏర్పడటంతో అవస్థలు పడుతున్నాం. బీటీ రోడ్డు వేయాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకునే వారు లేరు. ఇప్పటికైనా పాలకులు బీటీ రోడ్డు వేసి సమస్యలను పరిష్కరించాలి.

\- ఉడుత రంజిత్, ఖిలాషాపూర్

గుంతలతో ప్రమాదాలు..



మా గ్రామం నుంచి విద్యార్థులు ఖిలాషాపూర్ పాఠశాలకు వెళ్తున్నారు. గుంతల రోడ్డుపై ప్రయాణిస్తు నరకం అనుభవిస్తున్నారు. రోడ్డంతా గుంతలమయంగా మారడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధ్వాన రోడ్డుపై రాత్రి పూట రాకపోకలు సాగించాలంటే ఇబ్బందిగా మారింది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి తగినచర్యలు తీసుకోవాలి.

\- బాల్నె శ్రీనివాస్, మాదారం

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజు

లింగాలఘణపురం : గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు కోరారు. మండల కేంద్రంలో జరుగుతున్న మండల స్థాయి సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజు మాట్లాడుతూ సమాజంలో దోపిడీ అణచివేత, సామాజిక వివక్ష పోవాలని, ఆర్థిక అసమానతలు లేని సమసమాజం నిర్మాణం కావాలని అందుకు కమ్యూనిస్టులతోనే సాధ్యమవుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించాలని కోరారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు చంద్రు నాయక్, మండల కార్యదర్శి కరుణాకర్, గోసంగి శంకరయ్య, దేవదానం, సమ్మయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వనభోజనాలు



కొడకండ్ల : వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తులు ఆదివారం సామూహిక వనభోజనాలకు తరలివెళ్లి ఉప్పలమ్మ, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ దేవతల ఆశీర్వాదంతో అందరు ఆరోగ్యంగా ఉండాలని మొక్కులు చెల్లించినట్లు వారు తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

పాలకుర్తి టౌన్ : ఆషాఢమాసం సందర్భంగా మండల కేంద్రంలో ఆర్యవైశ్య మండల, పట్టణ, మహిళా, యువజన సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఆదివారం వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుల కోలాటం, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. నిర్వహించారు. పాడి పంటలు, వ్యాపారాల్లో, పిల్లపాపలను చల్లగా చూడాలని గ్రామ దేవతలను, కుల దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు చారగొండ్ల ప్రసాద్, తమ్మి రాంబాబు, చీదర జగదీష్,గజ్జి సంతోష్, బోనగిరి కృష్ణమూర్తి, విద్యాసాగర్, నాగమళ్ల సోమేశ్వర్, మారం శ్రీనివాస్,ఆల్లడి వెంకటేశ్వర్లు, తమ్మి స్రవంతి పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు



పనులను ప్రారంభిస్తున్న శివరాజ్ యాదవ్

జనగామ రూరల్ : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ అన్నారు. ఆదివారం శామీర్‌పేట గ్రామంలో, పట్టణంలోని 6వ వార్డులో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. పేదల సొంతింటి కళ కాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజు, బుచ్చిరెడ్డి, సిద్దులు, మల్లారెడ్డి, కళ్యాణి, కృష్ణారెడ్డి, ఉపేందర్, కౌసల్య, సుధాకర్, లక్ష్మి వీరమల్లు, తదితరులు పాల్గొన్నారు.

జనగామ : రాష్ట్రంలోని పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి, లబ్ధిదారులకు మంజూరు పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు భూషపర్వతాలు, బండ రాజు, ఎం.రా జేష్, హరీష్, రమేష్, నోముల మహేష్ తదితరులు ఉన్నారు.

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి విజేందర్



వ్యర్థాలను పరిశీలిస్తున్న సీఐటీయూ నాయకులు

జనగామ రూరల్ : పట్టు పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టు పరిశ్రమ నుంచి వస్తున్న వ్యర్థాలను ఆయన పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల ఆర్య సిల్క్ పరిశ్రమ నుంచి వెలువడిన పట్టు పురుగుల వ్యర్థాలను ఆయన పరిశీలించారు. కోశాధికారి అన్నబోయిన రాజు, బూడిద ప్రశాంత్, గంగరబోయిన మల్లేష్ రాజ్, ఉదయ్ నరసింహ, అనిల్, ఇమ్రాన్, కిరణ్ మధు, ప్రదీప్, రాజు, సందీప్, రాము, భాస్కర్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో చెరువులు నింపాలి



రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

- రఘునాథపల్లిలో బీజేపీ నేతల రాస్తారోకో

రఘునాథపల్లి : బొమ్మకూరు రిజర్వాయర్ నుంచి మండలంలోని చెరువులు నింపాలని బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సర్వీస్ రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. దీంతో వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు రాస్తారోకో వద్దకు చేరుకొని విరమింపజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచినా వర్షాలు లేక నారుమడులు కూడా పారే పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించి మండలంలోని కాలువలను వెంటనే పూర్తి చేయాలన్నారు. సాగు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు కావటి ముత్యాలుయాదవ్, కల్వగూరి ప్రభాకర్, విజయభాస్కర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, తిరుమలప్రసాద్, దామెదర్ రెడ్డి, ఉడుత రంజిత్ యాదవ్, తుమ్మల సోమేశ్వర్, వసంత్, మహేష్, అఖిల్, రవికుమార్, రాఘవేందర్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చివరి వరకు ప్రజల కోసమే..

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ : వేలేరు మాజీ జెడ్పీటీసీ చాడ సరిత తన చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పని చేశారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ఆవేదనను వెలిబుచ్చారు. ఆరు నెలల నుంచి కేన్సర్‌తో పోరాడుతూ తుది శ్వాస విడిచారని కన్నీటి పర్యంతమయ్యారు. జెడ్పీటీసీగా ఎన్నికైన తర్వాత తన సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. సరిత ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

ఎమ్మెల్యేకు పరామర్శ

బచ్చన్నపేట : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పీఏసీఎస్ వైస్ చైర్ పర్సన్ మద్దికుంట రాధ కుటుంబ సభ్యులు ఆదివారం పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యేను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

వరుణుడు కరుణించాలని..



అలింపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బచ్చన్నపేటలో కప్పతల్లి ఆడుతున్న చిన్నారులు

బచ్చన్నపేట : చినుకు జాడలేక పంటలు ఎండిపోతున్నాయి.. పత్తి, మొక్కజొన్న చేన్లు వాడిపోతున్నాయి. ఇప్పటికై బలమైన కార్తెలు వెళ్లిపోతున్న.. వరుణుడి కరుణ లేదని మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు ఆదివారం బతుకమ్మ ఆడారు. అలాగే వర్షాలు బాగా కురవాలని చిన్నారులు కప్పతల్లి ఆడారు. అనంతరం నీళ్ల బిందెలతో గ్రామాల్లోని దేవతల గుళ్లపై నీళ్లు పోసి వరుణ దేవుడికి మొక్కులు చెల్లించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బచ్చన్నపేట : మండలంలోని రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సుంకెర నగేష్ మృతి చెందగా పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. నగేష్ మృతదేహనికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. ఇర్రి రమణారెడ్డి, చంద్రారెడ్డి, సతీష్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, కృష్ణంరాజు, కనకయ్య ఉన్నారు.



పరామర్శిస్తున్న రాజయ్య

జఫర్‌గఢ్ : మండలంలోని సూరారం గ్రామానికి చెందిన అనుముల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పార్టీ బృందంతో కలసి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు పసునూరి మహేందర్‌రెడ్డి, పెంతల రాజ్‌కుమార్, శ్రీనివాస్, అకారపు యాకయ్య, మారపల్లి కరుణాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నాను నాయక్ కుటుంబానికి..



నాను నాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దయాకర్‌రావు

పాలకుర్తి టౌన్ : మండలంలో టీఎస్‌కే తండాకు చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ధరావత్ నాను నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం పరామర్శించారు. నాను నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

అండగా ఉంటా..

దేవరుప్పుల : పార్టీ కోసం పాటుపడే కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని కడవెండికి చెందిన కాశబోయిన యాదయ్య మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



ముకుందరెడ్డి (ఫైల్)

జఫర్‌గఢ్ : మండలంలోని సాగరం గ్రామానికి చెందిన యారం ముకుందరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు. ఈ నెల 5వ తేదీన ముకుందరెడ్డి తన పని నిమిత్తం బైక్‌పై స్టేషన్‌ఘన్‌పూర్‌కు వెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో రేగడితండా గ్రామ శివారు టీబీతండా వద్ద బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న గుంతలో పడిపోవడంతో ముకుందరెడ్డి గాయపడ్డాడు. దీంతో పాటు అతనిపై బైక్ పడడంతో లేవలేని స్థితిలో స్పృహతప్పి పడిపోయాడు. తెల్లవారుజామున తండాకు చెందిన ఓ వ్యక్తి చూసి ముకుందరెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడినట్లు కుటుంబ సభ్యులకు తెలపడంతో వెంటనే 108 వాహనంలో జఫర్‌గఢ్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. పరిస్థితి విషమించడంతో గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న గోపాల్‌రెడ్డి

పాలకుర్తి టౌన్ : పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఆ పార్టీ పాలకుర్తి ఇన్‌చార్జ్ కుందూరు గోపాల్‌రెడ్డి, ఇట్టి శ్యాంసుందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కమ్మగాని నాగన్న, కారుపోతుల శ్రీనివాస్, వీరమనేని యాకాంతారావు, ఎండీ మదార్, బైరు భార్గవ్, పసులాది వెంకటేష్, గాదెపాక భాస్కర్, పన్నీరు వెంకన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

‘బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలి’



సమావేశంలో మాట్లాడుతున్న సందీప్

జనగామ రూరల్ : బీఆర్ఎస్ పార్టీ విజయానికి కార్యకర్తలు గ్రామస్థాయిలో కృషి చేయాలని పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ అన్నారు. ఆదివారం మండలంలోని గానుగుపహడ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరాలని అందుకు పార్టీ కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటువేసేలా ప్రతీ కార్యకర్తలు పని చేయాలన్నారు. ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలపరిచేలా కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, పట్టణ జనరల్ సెక్రటరీ ఉడుగుల నర్సింహులు, శ్రీనివాస్, చెన్నూరి నవీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ బాలస్వామి, మైనార్టీ మండల అధ్యక్షుడు యాకూబ్ పాషా, నాయకులు సిద్దులు, శంకర్ నాయక్, చంద్రా రెడ్డి, రాములుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

పాలకుర్తి : తెలంగాణ మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన పాలకుర్తిలో నిర్వహిస్తున్న మూడో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేశ్ కోరారు. ఆదివారం నీరటి చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. సభకు రాష్ట్ర అధ్యక్షుడు గొర్రెంకల నర్సింహ, ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణలు హాజరవుతున్నారని తెలిపారు. పోరాటాల గడ్డ పాలకుర్తిలో జిల్లా మహాసభలకు అన్ని గ్రామాల నుంచి మత్స్యకారులు తరలి రావాలని కోరారు. ఈ నెల 29, 30, 31 తేదీల్లో రాష్ట్ర మహాసభలు కరీంనగర్‌లో నిర్వహించడం జరుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు తరాల చంద్రబాబు, నాయకులు మామిండ్ల సోమయ్య (ఎంఎస్), కత్తి దస్తగిరి, దేశబోయిన ప్రశాంత్, మామిండ్ల శ్రీనివాస్, దాసరి మధు, పంగ సైదులు, జీడి శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

లింగాలఘణపురం : మండలంలోని చీటూరు ఉన్నత పాఠశాలలో 1985–86 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు మారం వీరయ్య, వల్లాల ఆగయ్య, జఫర్ అలీ, దుస్సా జనార్దన్‌ను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు వజ్రమ్మ, భాస్కర్, సోమయ్య, యాదగిరి, శ్రీనివాసు, అంజమ్మ, నాగేంద్ర, రజాక్, సమీపుల్లా, భాస్కర్‌రెడ్డి, కరుణకార్, సుజాత, నర్సమ్మ, వాసవి, ఎస్ఎంసీ చైర్మన్ ప్రభాకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నర్సింహులు పాల్గొన్నారు.